# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 15 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 299

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రామప్ప శిల్పాలే.. ప్రాణం పోసుకొనెనా..!

వరంగల్, మహబూబాబాద్ – న్యూస్‌టుడే, బాలసముద్రం: కాకతీయ శిల్పకళను చూస్తూ.. ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆసక్తిగా గమనిస్తూ ప్రపంచ సుందరి పోటీదారులు సందడి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెయ్యేళ్ల చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉన్న వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్, రామప్ప దేవాలయాలను సందర్శించారు. ఆ రాతి కట్టడాలను తాకుతూ అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 72వ మిస్ వరల్డ్ పోటీల్లో

**కాకతీయ శిల్పకళను చూస్తూ.. ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆసక్తిగా గమనిస్తూ ప్రపంచ సుందరి పోటీదారులు సందడి చేశారు.**

పాల్గొంటున్న లాటిన్ అమెరికా దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు బుధవారం వరంగల్ నగరంలో పర్యటించగా ఐరోపా ఖండంలోని 35 దేశాలకు చెందిన అందగత్తెలు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప ఆలయాన్ని సందర్శించారు.



2లో

## ఎలా కట్టకూడదో చెప్పేదే..
# కాళేశ్వరం

**'రాష్ట్రంలో నీళ్లు పారలేదు కానీ నిధులన్నీ ఒకే కుటుంబానికి పారాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే భావోద్వేగాన్ని కొంత మంది రాజకీయాలకు వాడుకొన్నారు.**

- రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకైనా నీరు ఇవ్వలేదు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఎస్సెల్బీసీలో ఎనిమిది మంది బలి
- నీళ్లు, నిధులు, నియామకాల భావోద్వేగాన్ని కొందరు రాజకీయాలకు వాడుకొన్నారు
- ఇంజినీర్లు, జేటీవోలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రాష్ట్రంలో ఏటా ఐదు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సృష్టించే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. "నాడు మూసీకి వరదలు వస్తే మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను నిర్మించారు. నవాబ్ అలీ వందేళ్ల క్రితమే డిజైన్ చేసి, నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తోంది. కొత్తగా చేరిన ఇంజినీర్లు వారికి వారసులుగా నిలవాలి" అని సూచించారు.

## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు



2లో

ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు.



## చెడగొట్టు వానలతో ఆశలు చెల్లాచెదురు!

అకాల వర్షం మరోసారి అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చింది. ధాన్యం గింజలు కళ్లెదుటే వరద నీటిలో కొట్టుకుపోతుంటే వారు తల్లడిల్లారు. చెడగొట్టు వానలతో తమ ఆశలు గల్లంతయ్యాయని వాపోతున్నారు.



2లో

## 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!



2లో

- జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
- మే 27న కేరళను తాకే అవకాశం
- మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు



2లో



2లో

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్



2లో

## పేదల జీవితాలతో ఎందుకీ
# చెలగాటమా!?

వరంగల్‌లో కూల్చివేతలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. బుల్డోజర్ కంపెనీలతో ప్రభుత్వం రహస్య ఒప్పందం చేసుకుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. పేదల ఇళ్లు, దుకాణాలను ఎందుకు కూల్చుతున్నారని.. వారి జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేస్తున్నారని ఆయన నిలదీశారు.

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్

వేగుచుక్క
సీఖిత కృలం గొంతక...

## సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన

న్యూఢిల్లీ: సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన సాధించే దిశగా కేంద్రం ముందడుగు వేసింది. మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,707 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్‌లోని జెవార్‌లో ఈ యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'హోన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' హెచ్‌సీఎల్ సంయుక్తంగా ఈ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్ ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారు చేస్తుందని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ రంగాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సెమీకండక్టర్ యూనిట్ నిర్మాణంతో దాదాపు 2వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. సెమీ కండక్టర్ యూనిట్లలో నెలకు 3.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. కండక్టర్లకు వాడే పరికరాలు కూడా భారత్‌లో తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు- పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 శాతం సెమీకండక్టర్ల పరికరాలను అమెరికా కంపెనీలే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతపై దాదాపు 70 స్టార్టప్‌లు పని చేస్తున్నాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కొత్త విద్యా విధానం ద్వారా అకడమిక్ విద్య, పరిశ్రమల అనుసంధానానికి అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 270 విద్యా సంస్థల్లో విద్యార్థులకు సెమీ కండక్టర్ల సాంకేతికతపై శిక్షణనిస్తున్నట్లు- తెలిపారు. విద్యార్థులు రూపొందించిన చిప్‌లను మొహాలీలో ఉత్పత్తి చేశారని...వాటి తయారీలో గణనీయమైన మార్పులు వచ్చినట్లు- పేర్కొన్నారు. టెలికాం విభాగం కోసం యూనివర్సిటీలో 5జీ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ-ల్లో ఇన్క్యుబేటర్ల ఏర్పాటు జరుగుతోందని అన్నారు.

## గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన

హైదరాబాద్, కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గాంధీ భవన్ లోని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు బుధవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. పార్టీకి అండగా నిలిచిన మహిళా నేతలకు గౌరవం లేకుండా, పదవులు, ప్రభుత్వం, కార్పొరేషన్ లలో ఉన్నతస్థానాలు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బంధువులకే కేటాయిస్తున్నారంటూ ఆరోపించారు. పలు సంవత్సరాలుగా కుటుం-బ బాధ్యతలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎలా కట్టకూడదో చెప్పేదే.. కాళేశ్వరం



హైదరాబాద్: గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!

న్యూఢిల్లీ: నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను
తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే..

ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమూ!?



**హైదరాబాద్:** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్



న్యూఢిల్లీ: న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయ మూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది.

## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

**కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.

## 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి.

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి
## గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్దనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్దనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో

విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్దనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది.

# ప్రభుత్వం నోటిఫై చేసిన వరి విత్తనాలనే వాడాలి.

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 14**

ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన (గుర్తించబడిన) వరి విత్తనాలనే జిల్లా రైతులు వినియోగించేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఎపిఓలు, సహకార శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఖరీఫ్ పంటల సాగు ప్రణాళిక, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ, రేషన్ (ఆహార భద్రత) కార్డుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, వన మహోత్సవం, రాజీవ్ యువశక్తి దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల ప్రగతిని కలెక్టర్ ఒక్కో మండలం వారీగా సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసారి ఖరీఫ్ లో జిల్లా వ్యాప్తంగా 5.62 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా కాగా, అందులో ఒక్క వరి పంటనే 4.37 లక్షల ఎకరాలలో సాగు చేసే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సన్నాలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అమలు చేస్తున్న నేపథ్యంలో పూర్తి విస్తీర్ణంలో సన్నరకం వరి పంట సాగు చేస్తారని భావిస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వంచే గుర్తించబడిన సన్న రకాల ధాన్యం మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర రకాల వరి వంగడాలను జిల్లాలోని కొంతమంది రైతులు వినియోగిస్తుండడం వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సందర్భంగా పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ లో రైతులు ప్రభుత్వంచే గుర్తించబడిన 33 రకాల సన్న రకం వరి వంగడాలను వినియోగించేలా చూడాలన్నారు. సిద్ధి (డబ్ల్యుజిఎల్ 44), కాంపసాగర్ వేరైటి-1 (కేపిఎస్ 2874), సాంబ మసూరి (బిపిటి 5204), జగిత్యాల వేరైటి-3 (జిజిఎల్ 27356), జగిత్యాల వేరైటి-2 (జెజిఎల్ 28545), వరంగల్ సాంబా (డబ్ల్యుజిఎల్ 14), వరంగల్ సన్నాలు(డబ్ల్యుజిఎల్ 32100), జగిత్యాల మసూరి (జెజిఎల్ 11470), పోలాస ప్రభ (జెజిఎల్ 384), కృష్ణ (ఆర్ఎన్ఆర్ 2458), మానేరు సోనా (జెజిఎల్ 3828), తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), వరంగల్ వేరైటి-1119, కూనారం వేరైటి-2 (కేఎన్ఎమ్ 1638), వరంగల్ వేరైటి-2 (డబ్ల్యుజిఎల్ 962), రాజేంద్రనగర్ వేరైటి-4 (ఆర్ఎన్ఆర్ 21278), కూనారం వేరైటి-1 (కేఎన్ఎమ్ 733), జగిత్యాల సన్నాలు (జెజిఎల్ 1798), జగిత్యాల సాంబా (జెజిఎల్ 3844), కరీంనగర్ సాంబా (జెజిఎల్ 3855), అంజన (జెజిఎల్ 11118), నెల్లూరు మసూరి (ఎన్ఎల్ఆర్ 34449), ప్రత్యుమ్న (జెజిఎల్ 17004), సుగంధ సాంబా (ఆర్ఎన్ఆర్ 2465), శోభిని(ఆర్ఎన్ఆర్ 2354), సోమనాథ్ (డబ్ల్యుజిఎల్ 347), ఆర్ఎన్ఆర్ 31479 (పిఆర్సి), కేపిఎస్ 6251 (పిఆర్సి), జెజిఎల్ 33124 (పిఆర్సి), హెచ్ఎమ్టి సోనా, మరుటేరు సాంబా (ఎంటీయూ 1224), మరుటేరు మసూరి (ఎంటీయూ 1262), ఎంటీయూ 1271 రకాలకు చెందిన సన్న ధాన్యం వరి వంగడాలను విత్తుకోవాలని కలెక్టర్ సూచించారు.

# డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఘనంగా సన్మానం.



**జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మెరుగు నాగరాజు ఆధ్వర్యంలో...**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 14:**

నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బొద్దుల రాజేంద్ర ప్రసాద్ ను జిల్లా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.
డాక్టర్ రాజేంద్రప్రసాద్ అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలను గుర్తించి ఇటీవల రాజ్ న్యూస్ ఆయనకు విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారాన్నీ అందించింది. ఈ సందర్భంగా ఆయనను జిల్లా పద్మశాలి యువజన సంఘం ఘనంగా సన్మానించింది. శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘ అధ్యక్షులు మెరుగు నాగరాజు ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేస్తు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు పద్మ సుభాష్, అదేల్లి పురుషోత్తం, ఆకుపత్రి శ్రీకాంత్, దాసరి చంద్రకాంత్, కట్ట పాండురాజ్, కట్ట రాజేందర్, సామల సాయి కృష్ణ, పులగం సాయి, నల్లూరి రఘువీర్, పెంటం జగన్, పెంటి బాలరాజ్, సలహాదారులు చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనండి.

## బహుజన వామపక్ష కార్మిక సంఘాల పిలుపు.



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, మే 14**

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ లోని ఓంకార్ భవన్ లో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. సదస్సుకు బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు అధ్యక్షత వహించగా, బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ మాట్లాడారు. భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్ లను తీసుకొచ్చిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భారత బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు

అనిల్ కుమార్, కెహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ ప్రసాద్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు డి.రాజేష్, ఎఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు మల్లేష్, యకయ్య, టీఎఫ్టీయూ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యస్. ఖలీల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మృతదేహాలు కొంటాం..

**తెలంగాణ:** వైద్య విద్యలో శరీర నిర్మాణ శాస్త్రం అధ్యయనానికి మృతదేహాలు అత్యవసరం కాగా, ప్రైవేటు వైద్య కళాశాలల్లో వాటి లభ్యత ఆందోళనకరంగా పడిపోయింది. మహారాష్ట్ర, కర్ణాటక వంటి సరిహద్దు ప్రాంతాల నుండి పేద కుటుంబాల మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాల కొరతను తీర్చడానికి కొన్ని కళాశాలలు రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నప్పటికీ, ఇది విద్యార్థుల అనుభవపూర్వక అభ్యాసానికి ప్రత్యామ్నాయం కాదు. దీంతో దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ప్రైవేటు వైద్య కళాశాలల్లో మృతదేహాల కొరత తీవ్రంగా ఏర్పడింది. వైద్య విద్యలో శరీర నిర్మాణం, అవయవాల పనితీరుపై అవగాహన కోసం విద్యార్థులకు మృతదేహాలు కీలకం. అయితే.. ప్రైవేటు కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తుండటంతో మృతదేహాల కొరత ఏర్పడింది. దీంతో కొన్ని కళాశాలలు అనైతిక మార్గాల్లో మృతదేహాలను సేకరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు గ్రామాల పేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నాయని సమాచారం. మృతదేహానికి లక్ష రూపాయల వరకు చెల్లించడానికి కూడా సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. అంత్యక్రియల ఖర్చు తప్పుతుందని, పైగా డబ్బు కూడా వస్తుందని దళారులు పేదలను నమ్మిస్తున్నారని ఆరోపణలున్నాయి.

ప్రభుత్వ వైద్య కళాశాలలకు మృతదేహాలు రెండు రకాలుగా వస్తాయి. అనాథల మృతదేహాలు, రోడ్డు ప్రమాదాల్లో గుర్తుపట్టలేనంతగా దెబ్బతిన్న మృతదేహాలను కుటుంబ సభ్యులు గుర్తించకపోతే ఆసుపత్రులు స్వీకరిస్తాయి. ఇక కొందరు చనిపోయాక తమ శరీరాన్ని వైద్య కళాశాలలకు దానం చేయమని వీలునామా రాస్తుంటారు. ఇలాంటి మృతదేహాలకు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొరత ఉండదు. అయితే కొత్తగా ప్రైవేటు వైద్య కళాశాలలు పెరగడంతో వాటికి మృతదేహాల కొరత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు వైద్య విద్య డైరెక్టరేట్‌కు లేఖలు రాశాయి. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య ఆధారంగా అనాటమీ విభాగానికి మృతదేహాలు అవసరం. సాధారణంగా 250 సీట్లు ఉన్న వైద్య కళాశాలకు ఏడాదికి సగటున 10 మృతదేహాలు అవసరం. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలోనే అనాటమీ ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా ఉంటుంది. వైద్య విద్యలో భాగంగా మృతదేహాలను కోసి శరీర నిర్మాణం గురించి విద్యార్థులకు వివరిస్తారు. తర్వాత ఆ మృతదేహాలను ప్రత్యేక రసాయనాలతో నింపిన ఫార్మాలిన్ ట్యాంకుల్లో భద్రపరుస్తారు. దీని ద్వారా వైద్య విద్యార్థులకు మానవ శరీరంపై అనుభవపూర్వక జ్ఞానం వస్తుంది. కొన్ని వైద్య కళాశాలలు మృతదేహాలకు బదులుగా రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నాయి. అయితే మానవ శరీరంపై ప్రత్యక్ష అనుభవం లేకపోవడం వల్ల విద్యార్థులకు పూర్తి అవగాహన రాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మార్చురీల్లోని అన్‌క్లెయిమ్డ్ మృతదేహాలను ప్రైవేటు కళాశాలలకు విక్రయించేందుకు అనుమతిస్తూ గతంలో ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. అయితే దీనిపై నైతికపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ప్రవేట్ వైద్య కళాశాలలు ఇలా దళారుల ద్వారా శవాలను కొని.. పరిశోధనలకు ఉపయోగించడం ఆందోళన కలిగిస్తోంది.

# సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం..




**తెలంగాణ:** నిరుద్యోగ యువత కోసం తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కల్పించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహాయం అందించనుంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తులు అందగా.. మండల స్థాయిలో ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందిస్తామని తేల్చి చెప్పారు. నిరుద్యోగ యువత తలెత్తుకుని జీవించేందుకు ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి.. మీడియా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా స్పందించారు. సిబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని.. అవన్నీ అసత్య ప్రచారాలేనని స్పష్టం చేశారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని భట్టి మండిపడ్డారు.

గత కొన్ని రోజులుగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోరును పరిగణలోకి తీసుకుంటారని.. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న యువతలో తీవ్ర ఆందోళన నెలకొంది. గ్రామీణ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. అందుకే ఈ పథకం గైడ్ లైన్స్‌లో సిబిల్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకోవద్దనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సిబిల్ స్కోరు వివాదంపై డిప్యూటీ సీఎం తాజాగా క్లారిటీ ఇచ్చారు.

మంగళవారం రోజున భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో భట్టి విక్రమార్క.. పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజీవ్ యువ వికాసం లాంటి పథకం భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేదని భట్టి తేల్చి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి.. స్వయం ఉపాధి సాధించుకుని ఎదగడానికి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని గానీ, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు.

దీంతో గత పదేళ్లలో తెలంగాణ యువత నిరాశ, నిస్పృహల్లో బతికిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత 52 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# నన్ను రోడ్డు మధ్యలో



**హైదరాబాద్:** ఎన్వీఎస్ రెడ్డి హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తన అద్వితీయమైన నాయకత్వంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు నడిపించారు. ఆయన దూరదృష్టి, అంకితభావం.. పట్టుదల వల్లనే ఈ మెట్రో ప్రాజెక్టు ఈ రోజు ఇంతటి విజయాన్ని సాధించింది. ఏ పని మొదలుపెట్టినా ప్రారంభంలో అందరూ నిరుత్సాహపరుస్తారు.. కానీ పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని ఆయన నిరూపించారు.

హైదరాబాద్‌కు మెట్రో రైలు ప్రతిపాదన చేసినప్పుడు ఎన్వీఎస్ రెడ్డి చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. 'రోడ్డు మధ్యలో రైలు ఏంటి? ఇది ఒక పిచ్చి ఆలోచన' అని చాలా మంది అన్నారని అతడు ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలను అర్థం చేసుకున్న ఆయన, %వీమీూ% ప్రాజెక్ట్ తెస్తే దానిని కూడా 'వేస్ట్ ప్రాజెక్ట్' అని కొట్టిపారేశారని గుర్తు చేశారు. చంద్రబాబు తర్వాత గెలిచిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా నగరంలోని ట్రాఫిక్ సమస్యలపై ఆరా తీయగా.. ఫ్లైఓవర్లు , హైదరాబాద్ మెట్రో గురించి ఆయనకు వివరించినట్లు చెప్పాడు. ఏడాదిపాటు క్షుణ్ణంగా అధ్యయనం చేశాకే హైదరాబాద్‌కు మెట్రో వస్తే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని వైఎస్ఆర్‌కు చెప్పినట్లు తెలియజేశారు. ఈ సవాళ్లన్నింటినీ ఎదుర్కొని.. ఎన్వీఎస్ రెడ్డి తన పట్టుదలతో ఈ ప్రాజెక్టును ముందుకు నడిపించారు. నేడు హైదరాబాద్ మెట్రో నగర రవాణా వ్యవస్థలో ఒక కీలకమైన భాగంగా మారింది. లక్షలాది మంది ప్రయాణికులకు ఇది సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తోంది. అంతేకాకుండా నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడుతోంది. ప్రారంభంలో అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ.. హైదరాబాద్ మెట్రో నేడు ఒక విజయవంతమైన ప్రాజెక్టుగా నిలిచింది. ఇది ఎన్వీఎస్ రెడ్డి ముందుచూపు.. సరైన ఆలోచన విధానానికి నిదర్శనగా నిలిచింది.

శరవేగంగా రెండో దశ పనులు..

హైదరాబాద్ మెట్రో మొదటి దశ 2017 నవంబర్ 28న ప్రారంభమైంది. ప్రస్తుతం రెండవ దశ పనులు జరుగుతున్నాయి. రెండో దశలో మొత్తం 116.2 కిలోమీటర్ల మేర కొత్త మార్గాలు ఏర్పాటుకాబోతు న్నాయి. ఈ దశలో మియాపూర్ నుంచి పటాన్‌చెరు, ఎల్.బి.నగర్ నుంచి హయత్‌నగర్, నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయిదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్, అలాగే పాతబస్తీలో ఎం.జి.బి.ఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో మార్గాలు ప్రణాళికలో ఉన్నాయి. ఇవి మొత్తం 5 కొత్త కారిడార్లు, నగరంలోని ప్రధాన ప్రాంతాలను మెట్రో సేవలకు అనుసంధానించనున్నాయి.

కేంద్ర ప్రభుత్వం సహకారంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం వివిధ మార్గాలకు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదికలు తుది దశకు చేరాయి. రెండో దశ విస్తరణతో హైదరాబాద్ మెట్రో మొత్తం 185 కిమీలకు పెరుగుతుంది. ఇది నగర ట్రాఫిక్ భారం తగ్గించడంలో, కాలుష్యం తగ్గించడంలో, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. హైదరాబాద్ నగరం రోజు రోజుకీ ప్రపంచ స్థాయి మేఘనగరంగా మారుతోంది. ఈ మార్పులో మెట్రో రైలు రెండో దశ ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. దీనికి దిశా నిర్దేశం చేసింది మాత్రం ఎన్వీఎస్ రెడ్డి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# 4 ఎకరాలపైబడిన వారికి రైతుభరోసా నిధులు..



**తెలంగాణ:** తెలంగాణలోని రేవంత్ సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. అన్నదాతలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తోన్న రైతు భరోసాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక ప్రకటన చేసింది. నాలుగెకరాలు, ఆపై భూమి ఉన్న రైతులకు ఇంకా రైతు భరోసా అందలేదు. నిధులు ఎప్పుడు విడుదలవుతాయో తెలియక.. అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ వారికి శుభవార్త చెప్పింది. రబీ సీజన్‌కు సంబంధించి నాలుగు నుంచి 10 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు మే చివరి వారంలోగా రైతు భరోసా నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు అవసరమైన నిధులను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చేవారంలో రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. అనంతరం రైతు భరోసా చెల్లింపుల ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రబీ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేసింది. మొదటి దశలో భాగంగా రైతుల అకౌంట్లలోకి నిధులను జమ చేశారు. రెండో దశలో ఫిబ్రవరి 5న, మూడో దశలో ఫిబ్రవరి 11న రైతు భరోసా నిధులు విడుదల చేశారు. మొదటి మూడు దశల్లో.. నాలుగు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నాలుగెకరాలు ఆపై ఉన్న వారికి రైతు భరోసా నిధులు ఇంకా అందలేదు.

ఈ క్రమంలో వారందరికి రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అయితే, వీటిని కూడా దశలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం.ఇప్పటి వరకు నాలుగెకరాలలోపు రైతులందరికి రైతు భరోసా నిధులు జమయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు ఎకరాలకిపైగా భూమి కలిగిన రైతులు దాదాపు 35లక్షల మంది ఉన్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన వారంతా రైతు భరోసా నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. మే చివరి నాటికి వారి ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

ఇక ఈ ఏడాదికి సంబంధించి.. ఖరీఫ్ సీజన్ జూన్లో ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ప్రభుత్వం.. జూన్ నెల వరకు రబీ సీజన్‌కు సంబంధించిన చెల్లింపులు పూర్తి చేయాలని భావిస్తోంది. ఆ తరువాత జూలై నుంచి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధుల చెల్లింపు ప్రక్రియను ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# పెళ్లి చూపుల కోసం టిప్స్ అడిగిన అబ్బాయి..



**తెలంగాణ:** సోషల్ మీడియాను ఎవరికి నచ్చిన విధంగా వాళ్లు వాడేసుకుంటున్నారు.. మంచికి ఉపయోగించే వారు కొంతమంది ఉంటే.. చెడుకు వాడే వారు మరికొందరు ఉన్నారు. దీనిలో భాగంగానే ఇక్కడ ఓ సంఘటన జరిగింది. పెళ్లి చూపుల గురించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా, ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

పెళ్లి చూపులు అనేది వివాహానికి ముందు కాబోయే వధూవరులు ఒకరినొకరు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసే ఒక సాంప్రదాయ పద్ధతి. ఇది తరతరాలుగా భారతీయ సమాజంలో కొనసాగుతూ వస్తోంది. అయితే.. కాలక్రమేణా ఈ పద్ధతిలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా.. సాంకేతికత అభివృద్ధి చెందడం, సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ఈ ప్రక్రియలో గణనీయమైన మార్పులు సంభవించాయి. గతంలో.. కుటుంబ సభ్యులు, బంధువులు వధూవరుల గురించి సమాచారం సేకరించి సంబంధాలు కుదిర్చేవారు. ఈ ప్రక్రియలో వారి అభిప్రాయాలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు.

కానీ.. నేడు యువతీయువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే విషయంలో ఎక్కువ స్వేచ్ఛను కోరుకుంటున్నారు. ఇంటర్నెట్ , స్మార్ట్‌ఫోన్‌ల రాకతో.. పెళ్లి సంబంధాల కోసం అనేక వెబ్‌సైట్లు మరియు యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి వధూవరులు తమ వివరాలను నమోదు చేసుకుని, తమకు కావలసిన లక్షణాలు ఉన్న భాగస్వామిని ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నాయి. అంతేకాకుండా.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు యువతీయువకులు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవడానికి ఒక వేదికగా మారాయి. పెళ్లి చూపులకు సంబంధించిన ఈ పోస్ట్ కూడా అలాంటిదే.

'శుక్రవారం నాకు పెళ్లి చూపులు, ఏమైనా సలహాలుంటే చెప్పండి' అని ఒక వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేయగా.. నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా.. ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. కొందరు సరదాగా స్పందించగా, మరికొందరు సీరియస్‌గా సలహాలు ఇచ్చారు.

ఒక నెటిజన్ చమత్కరిస్తూ.. పెళ్లి చూపులకు వెళ్లేముందు టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్, సిబిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలి అని సలహా ఇచ్చాడు. మరొకరు మరింత ముందుకెళ్లి.. ముందు అమ్మాయికి వేరే ఎవరితోనైనా సంబంధం ఉందో లేదో తెలుసుకో బ్రూ.. లేదంటే నీ జీవితం అంతే ఇక.. అని హెచ్చరించాడు. పోస్ట్ పెట్టిన వ్యక్తి దీనికి స్పందిస్తూ.. 'నేను అలా అడగలేను' అని బదులిచ్చాడు.

చాలామంది అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ 'ఆల్ ది బెస్ట్' అని కామెంట్ చేయగా.. అతను 'భయంగా ఉంది' అని బదులివ్వడం విశేషం. మరొక నెటిజన్ పెళ్లి చేసుకోవడం కన్నా ఒంటరిగా ఉండటమే మంచిదని అభిప్రాయపడ్డాడు. గతంలో అమ్మాయిలు పెళ్లి చూపులంటే భయపడేవారని.. కానీ ఇప్పుడు అబ్బాయిలు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని మరొకరు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నెటిజన్ మరింత వినూత్న సలహా ఇస్తూ.. 'సిబిల్ స్కోర్, టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్‌తో పాటు శాలరీ పేమెంట్ స్లిప్ కూడా పట్టుకెళ్లు' అని సూచించాడు.

మరొక నెటిజన్ తన అనుభవాన్ని పంచుకుంటూ.


. 'బ్రో నాకు ఒక సంబంధం వచ్చింది. అమ్మాయి నేరుగా ఫోటో పెట్టమని అడిగితే పంపాను. అమ్మాయి మీరు చాలా నచ్చారని చెప్పింది. వాళ్ల అమ్మ నాన్న వచ్చి చూసుకుని మాకు అబ్బాయి ఓకే, మంచి రోజు చూసుకుని రండి అన్నారు. తర్వాత ఒక రోజు ఆ అమ్మాయి నాతో చాలాసేపు మాట్లాడి మీరు నచ్చారని చెప్పింది. మా ఇష్టాయిష్టాలు పంచుకున్నాం. అంతా బాగానే ఉంది. కానీ సడన్‌గా ఏమైందో ఏంటో సారీ అండి మా అమ్మానాన్నకి మీరు నచ్చారనే ఓకే చెప్పాను. కానీ మీరు నాకు నచ్చలేదు అని షాక్ ఇచ్చింది బ్రో. నాకేం అర్థం కాలేదు. సో రేపు ఫిబ్రవరి 14 అనగా ఇది అంతా జరిగింది. అండ్ నేనే తనకి నచ్చలేదు అని చెప్పు పెళ్లి కాన్సెల్ చేయండి అని చాలా రిక్వెస్ట్ చేసింది బ్రో. రెండు వారాల తరువాత ఎవరినో లవ్ చేసి లేచిపోయింది అని తెలిసింది. బతికిపోయావు రా బాబు అనుకున్నా.



# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.



# నందమూరి కుటుంబంలో మరో తారకరామా రావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం



కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్ హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం.



# పాన్ ఇండియా పేరుతో వంచన



అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలుతన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.



# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.